అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

సంపుటి - 2 సంచిక -111 గురువారం 10 జులై 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -6 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




6లో.

రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలు సమ్మె బాట


WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103


## 26/11 ముంబై దాడుల కేసు..

# తహావర్ రాణాకు కస్టడీ పొడిగింపు

- 26/11 ముంబై ఉగ్రదాడి కేసులో నిందితుడు తహావర్ రాణా
- ఆగస్టు 13 వరకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించిన ఢిల్లీ కోర్టు
- రాణాపై అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేసిన జాతీయ దర్యాప్తు సంస్థ
- దాడితో తనకు ఎలాంటి సంబంధం లేదని విచారణలో వెల్లడి




2లో

# ఢిల్లీకి చేరిన కుర్చీ పంచాయతీ..

- సీఎం సిద్ధూ, డిప్యూటీ సీఎం డీకే హస్తిన పర్యటన
- బెంగళూరులో ఎమ్మెల్యేలతో చర్చిస్తున్న పార్టీ ఇన్‌చార్జ్ సుర్జేవాలా
- నాయకత్వ మార్పుపై పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ
- కర్ణాటక సీఎం మార్పుపై మరోసారి ఊహాగానాలు





# చర్చకు రెడీ..!

## అసెంబ్లీ కాదంటే..మీ ఫామ్ హౌస్ లో

### నమ్మి ఓట్లేస్తే సీమకు నీళ్ల తరలిస్తారా

### నీటి వాటాలపైమీరేం చేశారో..మేమేం చేశామో తేలుద్దాం

### నిపుణులను కూడా పిలుద్దాం..వారి సమక్షంలో చర్చిద్దాం

హైదరాబాద్, **జూలై9(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే ..వారిని వంచించేలా కేసీఆర్ నీళ్ళు రాయలసీమకు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాతిపిత అని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు కదా.. తెలంగాణలో ఆయనకట్టు- ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు. నల్గొండకు కోతలు... రంగారెడ్డి కి నీళ్ళు ఇవ్వలేదన్నారు.. గోదావరి నీళ్ల రాయలసీమ తీసుకుపోతే తప్పులేదని అన్నారని చెప్పారు. పొద్దున్న క్లబ్.. రాత్రి ఐతే పబ్బుల్లో చర్చ చేయాలని చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.. కేసీఆర్.. మీ సుదీర్ఘ అనుభవం తీసుకుంటామని సీఎం పునరుద్ఘాటించారు. మీరు ఏ రోజు చెప్తే.. ఆ రోజు సభ పెడతామని.. స్పీకర్ అనుమతితో నిపుణులను పిలిచే వెసులు బాటు చేస్తామన్నారు. రాజకీయాల్లో ఎలా ఉన్నా.. నిపుణుల అభిప్రాయాలు కూడా సభ నుంచి ప్రజలకు తెలియాలన్నారు.. కేసీఆర్.. ఎప్పుడు అంటే అప్పుడు సభ పెడతామని పునరుద్ఘాటించారు. 9 ఏళ్లలో మీరు చేసిన నిర్ణయాలు.. ఏడాదిన్నర లో మేము చేసిన ప్రయత్నాలు సభలో చర్చ పెడదామన్నారు. మంచి వాతావరణంలో చర్చ చేద్దామని.. ఎవరి గౌరవానికి భంగం కలగకుండా చూసే బాధ్యత తనదని సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్...మీరు రండి. నిపుణులను పిలుస్తాం. మిగతాది 2లో...

# ఈ నెల 17న ఒక్క రైలును కూడా కదలనివ్వం: కవిత



2లో.

42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించాలన్న కవిత

ఎన్డీయేలో బీసీ వ్యతిరేకత పాతుకుపోయిందని విమర్శ

స్థానిక ఎన్నికల్లో తెలంగాణ జాగృతి పోటీ చేయదని స్పష్టీకరణ

# 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు ఎన్ఎంసీ గ్రీన్ సిగల్

### 4,090 ఎంబీబీఎస్ సీట్లు యధాతథం

### రాష్ట్ర వైద్యారోగ్యశాఖకు ప్రశంసలు




హైదరాబాద్ **జూలై9(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలోని 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) గ్రీన్ సిగల్ ఇచ్చింది. దీంతో రాష్ట్రంలో 4,090 ఎంబీబీఎస్ సీట్లు ఈ ఏడాది కూడా కొనసాగనున్నాయి. మెడికల్ కాలేజీల తనిఖీ సందర్భంగా బోధనా సిబ్బంది కొరతను గుర్తించిన ఎన్ఎంసీ ఫ్యాకల్టీ కొరతను అధిగమించేందుకు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ తీసుకుంటున్న చర్యలను ప్రశంసించింది. ఇటీవల ఫ్యాకల్టీ కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం టీచింగ్ ఫ్యాకల్టీకి పెద్ద సంఖ్యలో పదోన్నతులు కల్పించింది. మిగతాది 2లో...

# హెచ్‌సిఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ అరెస్టు

హైదరాబాద్ **జూలై9(జర్నలిస్ట్ వార్త):** సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్), హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ)మధ్య జరిగిన వివాదం కొత్త మలుపు తిరిగింది. ఈ వివాదంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ రావుతో పాటు మరొకరిని సిఐడి అధికారులు బుధవారం అదుపులోకి తీ సుకున్నారు. మిగతాది 2లో...





# స్థానిక ఎన్నికలు.. బీసీ రిజర్వేషన్లు!

నేడు క్యాబినెట్ భేటీలో చర్చ ప్రధానంగా వీటిపైనే

గవర్నర్ ద్వారా ఆర్డినెన్స్, జీవో జారీకి అవకాశం!

బనకచర్ల, రాజీవ్ యువ వికాసంపైనా చర్చ

2లో.




# మంత్రుల తీరుపై సిఎం అసహానం..!

### బాగా పనిచేయకుంటే మాజీల జాబితాలో చేరుతారు

### కేబినేట్ భేటీలో ఘాటుగానే హెచ్చరికలు

అమరావతి, **జూలై9(జర్నలిస్ట్ వార్త):** మరోమారు మంత్రులకు సిఎం చంద్రబాబు ఘాటుహెచ్చరికలు చేశారు. ప్రజల్లోకి వెళ్లాలని, ప్రభుత్వ కార్యక్రమాల అమలను పరిశీలించాలన్నారు. లేకుంటే మాజీలు కాక తప్పదన్నరు. ఈ మేరకు కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ మంత్రులు.. ఇక రోజులు లెక్కపెట్టుకోండి అని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై సరిగ్గా స్పందించ కున్నా.. కార్యకర్త, నాయకులకు గౌరవం ఇవ్వకున్నా.. మీ ప్లేస్‌లో కొత్తవారు వస్తారని మంత్రులకు స్పష్టం చేశారు. ఇక నుంచి మీరు 1995 సీఎంను చూస్తారని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. మంత్రివర్గ సమావేశంలో 12 అంశాలపై చర్చించారు. మంత్రులు ఎవరూ సంతృప్తికరంగా పనిచేయడం లేదని కేబినెట్ భేటీ-లో సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళా ఎమ్మెల్యేను వైసీపీ నేతలు కించపరిస్తే.. వెంటెనే ఎందుకు స్పందించలేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. మిగతా 2లో...






# భారత్ బంద్ ప్రశాంతం

- 10ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో ఆందోళనలు
- బెంగాల్, కేరళ, ఒడిశా రాష్ట్రాల్లో ఎఫెక్ట్
- మూతపడిన పలు పరిశ్రమలు
- ప్రధాన రంగాలన్నీ ప్రభావితం
- కేంద్ర ప్రభుత్వం తీరుపై పెద్ద ఎత్తున నినాదాలు

న్యూఢిల్లీ, **జూలై9(జర్నలిస్ట్ వార్త):** కొత్త కార్మిక చట్టాలు, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 10 ట్రేడ్ యూనియన్లు బుధవారం దేశవ్యాప్తంగా భారత్ బంద్కు పిలుపునిచ్చాయి. కార్మిక సంఘాల పిలుపు మేరకు ఉద్యోగులు, కార్మికులు నిరసనకు దిగారు. మిగతాది 2లో...

# భారత్ బంద్ ప్రశాంతం



**న్యూఢిల్లీ, జూలై9(జర్నలిస్ట్ వార్త):** ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, ఎన్ఎండీసీ లిమిటెడ్, ఖనిజ, ఉక్కు కంపెనీల ఉద్యోగి సంఘాలు, బ్యాంకులు, బీమా కంపెనీలతో సంబంధం ఉన్న సంఘాలు, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగ సంఘాలు సమ్మెలో పాల్గొన్నాయి. యునైటెడ్ కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంస్థలు కూడా సమ్మెకు మద్దతు ఇచ్చాయి.

ఈ బంద్ లో దాదాపు 25 కోట్ల మంది సంఘటిత, అసంఘ టిత రంగ కార్మికులు పాల్గొన్నట్టు అంచనా ఉంది. బంద్ కారణంగా బ్యాంకులు, పోస్ట్, బీమా, రవాణా, పరిశ్రమ, బొగ్గు తవ్వకం నుంచి నిర్మాణం వంటి ప్రధాన రంగాలు ప్రభావితం అయ్యాయి. కార్మిక సంఘాల పిలుపు మేరకు శ్రేణులు రోడ్లపైకి వచ్చారు. భారత్ బంద్ ప్రభావం ఎక్కువగా పశ్చిమబెంగాల్, కేరళ, ఒడిశాలో ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. కేరళలోని కొట్టాయంలో వ్యాపారస్థులు బంద్కు మద్దతు ప్రకటించారు. దుకాణాలు, షాపింగ్ మాల్స్ మూసి ఉంచారు. పుదుచ్చేరిలోబంద్ ప్రభావ ఎక్కువ గానే ఉంది. ఆటోలు. బస్సులు రోడ్లపై రాలేదు. దుకాణాలను ్న బంద్ చేసి వ్యాపార స్తులు బంద్కు మద్దతు తెలిపారు.

ఒడిశా రాజధాని భువనేశ్వర్లో సీఐటీయూ ఆధ్వర్యంలో రోడ్లను దిగ్బంధించారు. ఎర్ర జెండాలను చేతపట్టుకొన్న కార్య కర్తలు కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పెద్దపె ట్టున నినాదాలు చేశారు. మోదీ సర్కార్ కార్మికులకు వ్యతిరే కంగా ఆదానీ, అంబానీలకు మద్దతుగా పనిచేస్తోందని ఆరో పించారు. కనీస పెన్షన్ 9వేల రూపాయలు చేయాలన్న తమ డిమాండ్ను పట్టించుకోవటం లేదని మండిపడ్డారు. భారత్ బంద్కు పశ్చిమ బెంగాల్ ఆర్టీసీ బస్సు డ్రైవర్లు వినూత్నంగా సంఘీభావం ప్రకటించారు. సిలిగురిలో ఆర్టీసీ బస్సు డ్రైవర్లు హెల్మెట్లు ధరించి విధుల్లో పాల్గొన్నారు. . జాదవ్పుర్లో జాదవప్పుర్లలో రైలు రై రోకో నిర్వహించారు. ఎర్రజెండాలు పట్టుకొని రైలుట్రాక్పై బైఠాయించిన లెఫ్ట్ కార్యకర్తలు రైళ్ల రాకపోకలను అడ్డుకు న్నారు. మరికొందరు! కొందరు కార్యకర్తలు కొత్త కార్మికచట్టాలను వ్యతి రేకిస్తూ ప్రదర్శన నిర్వహించారు.

## తహావర్ రాణాకు కస్టడీ పొడిగింపు

● 26/11 ముంబై ఉగ్రదాడి కేసులో నిందితుడు తహావర్ రాణా

**న్యూఢిల్లీ, జూలై9(జర్నలిస్ట్ వార్త):**
26/11 ముంబై ఉగ్రదాడి కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న తహావర్ రాణా జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టు మరోసారి పొడిగించింది. బుధవారం ముగిసిన కస్టడీ గడువు నేపథ్యంలో రాణాను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కోర్టు ముందు హాజరుపరచగా, ఆగస్టు 13 వరకు కస్టడీని పొడిగిస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.

ఈ కేసుకు సంబంధించి జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ఇటీవల రాణాపై అనుబంధ ఛార్జిషీట్ను దాఖలు చేసింది. దర్యాప్తులో భాగంగా సహ నిందితుడు డేవిడ్ కోల్మన్ హెడ్లీతో రాణా జరిపిన టెలిఫోన్ సంభాషణల రికార్డింగ్లతో సరిపోల్చేందుకు అధికారులు ఇప్పటికే రాణా గొంతు, చేతిరాత నమూనాలను సేకరించారు. దాడుల కోసం లక్ష్యాలను ఎంపిక చేసేందుకు హెడ్లీకి అవసరమైన మ్యాప్లు, సూచనలతో కూడిన చేతిరాత నోట్లను రాణానే అందించాడని ఎన్ఐఏ అనుమానిస్తోంది.

అయితే, ఎన్ఐఏ విచారణలో రాణా తనపై ఉన్న ఆరోపణలను పూర్తిగా ఖండించాడు. ముంబై దాడుల ప్రణాళికతో గానీ, వాటిని అమలు చేయడంతో గానీ తనకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నాడు. తన చిన్ననాటి స్నేహితుడైన హెడ్లీనే రెక్కీ, ప్రణాళిక మొత్తం చూసుకున్నాడని, ఈ దాడికి పూర్తి బాధ్యత అతడిదేనని రాణా తెలిపాడు. విచారణ సమయంలో తాను ముంబై, ఢిల్లీతో పాటు కేరళకు కూడా వెళ్లినట్లు అంగీకరించాడు. ఒక పరిచయస్తుడిని కలిసేందుకే కేరళ వెళ్లినట్లు చెప్పి, ఆ వ్యక్తి వివరాలను అధికారులకు అందించాడు.పాకిస్థాన్ సైన్యంలో వైద్యుడిగా పనిచేసిన రాణాను, ఈ కేసులో విచారణ నిమిత్తం అమెరికా నుంచి భారత్కు తీసుకొచ్చిన విషయం తెలిసిందే.

## ఢిల్లీకి చేరిన కుర్చీ పంచాయతీ..

● సీఎం సిద్ధూ, డిప్యూటీ సీఎం డీకే హస్తిన పర్యటన

**న్యూఢిల్లీ, జూలై9(జర్నలిస్ట్ వార్త):**



కర్ణాటకలో ముఖ్యమంత్రి పదవి మార్పుపై జరుగుతున్న ప్రచారం ఇప్పుడు ఢిల్లీకి చేరింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇద్దరూ ఒకేసారి హస్తినలో పర్యటిస్తుండటంతో రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు ఊపందుకున్నాయి. కొందరు ఎమ్మెల్యేలు నాయకత్వ మార్పును కోరుతున్నారనే వార్తల నేపథ్యంలో, ఇద్దరు కీలక నేతలు కాంగ్రెస్ అధిష్టానంతో సమావేశం కానున్నారనే ప్రచారం ఈ ఊహాగానాలకు ఊతమిస్తోంది.అయితే, ఈ పర్యటన పూర్తిగా రాష్ట్ర అభివృద్ధి పనులకు సంబంధించిందేనని అటు సిద్ధరామయ్య, ఇటు డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన డీకే శివకుమార్, తాను రాష్ట్ర నీటిపారుదల ప్రాజెక్టులకు నిధుల గురించి చర్చించేందుకు వచ్చానని తెలిపారు. మంత్రివర్గంలో ఎలాంటి మార్పులు ఉండబోవని ఆయన తేల్చిచెప్పారు. "సీఎం సిద్ధరామయ్య రక్షణ మంత్రితో సమావేశం కోసం వచ్చారు. మా పర్యటనలన్నీ అభివృద్ధి కోసమే" అని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ కోరానని, ఆయన పాట్నా పర్యటన నుంచి తిరిగి రాగానే కలుస్తానని డీకే వివరించారు.మరోవైపు, పార్టీ కర్ణాటక ఇన్చార్జ్ రణ్దీప్ సుర్జేవాలా బెంగళూరులో ఎమ్మెల్యేలతో సమావేశమవుతున్నారు. దీనిపై డీకే స్పందిస్తూ, జిల్లా స్థాయిలో పార్టీని పునర్వ్యవస్థీకరించాలని అధిష్టానం కోరుతోందని, దానిపైనే సుర్జేవాలా కసరత్తు చేస్తున్నారని చెప్పారు. 2023లో కాంగ్రెస్ ఘన విజయం సాధించినప్పటి నుంచి సీఎం పదవిపై చర్చ కొనసాగుతూనే ఉంది. అప్పట్లో కుదిరిందని చెబుతున్న ఒప్పందం ప్రకారమే మార్పు జరగనుందనే వాదనలు వినిపిస్తున్నా, కాంగ్రెస్ దీనిపై అధికారికంగా స్పందించలేదు. నేతలు అభివృద్ధి పనులని చెబుతున్నప్పటికీ, ఒకేసారి ఇద్దరూ ఢిల్లీలో ఉండటం కర్ణాటక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## మంత్రుల తీరుపై సిఎం అసహనం..!

(మొదటి పేజి తరువాయి)

జరుగుతున్న పరిణామాలపై ప్రతి మంత్రీ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గతంలో కాంగ్రెస్ పార్టీతో రాజకీయాలు చేస్తే కేవలం సబ్జెక్టు మాత్రమే ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం దుష్ప్రచారం ఎక్కువైందని, మహిళలపై అసభ్య పదజాలం మాట్లాడుతున్నారని మంత్రులకు సీఎం వివరించారు. ఏడాది వ్యవధిలో నిత్యావసరాల ధరలు గణనీయంగా తగ్గించాం అని సీఎం చంద్రబాబు చెప్పారు. నిత్యావసర ధరలు తగ్గించి ప్రజలకు లబ్ధి చేకూర్చడంలో మంత్రివర్గ ఉపసంఘం బాగా కృషి చేసిందని ప్రశంసించారు. చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమయ్యారన్నారు. ఏపీలో ఏ నిత్యావసర వస్తువు ధర ఎంత మేర తగ్గిందో కేబినెట్లో సీఎం చంద్రబాబు స్వయంగా చదివి వినిపించారు. ఇండోసోల్కి భూములు వద్దని రైతులను రెచ్చగొట్టించిందే వైఎస్ జగన్ అని, అదే జగన్ పరిశ్రమలు తరలిపోతున్నాయ్ అంటూ తన మీడియాలో తప్పుడు రాతలు రాయిస్తున్నాడని మండిపడ్డారు. వైసీపీ కుట్రలను

# చర్చకు రెడీ..!

(మొదటి పేజి తరువాయి)

మా డాక్యుమెంట్ సభలో పెడతాం. మీరు సూచన చేయండి.. అవసరం అనుకుంటే మార్చుకుంటాం. కేసీఆర్.. ప్రతిపక్ష నాయకుడు. ఆయన ఆరోగ్యం బాగుండాలి అని నేను కోరుకుంటున్న. ఆయన కొడుకు మాత్రం నేనున్న అంటారు. మీ కుటుంబ సభ్యుల లొల్లి ఉంటే కుల పెద్దల్లో.. ఇంటి పెద్దల్లో కూర్చొని మాట్లాడుకోండి. ఎర్రవల్లి ఫామ్ హౌస్ కి మా మంత్రులను పంపిస్తా. కేసీఆర్ ఆరోగ్యం సహకరించక పోతే కుర్చీలో కూర్చోండి. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాక్ అసెంబ్లీ పెడదాం. మంత్రులు వద్దు అంటే... నేనే వస్తా. క్లబ్బులు.. పబ్బులకు మేము దూరం. చదువుకునే రోజుల నుండి మేము దూరం. గంజాయి బ్యాచు లను అణచివేతకు మెమో వ్యవస్థ ఏర్పాటు చేశాం. ఐతే అసెంబ్లీ.. లేదంటే మండలి... కాదు కూడదు అంటే ఎర్రవెల్లి ఫార్మ్ హౌస్ కి వస్తా. కానీ పబ్బులకు రాను. ఎవరు పెరిగిన వాతావరణం... వాళ్ళను అటు- ఆలోచించేలా చేస్తుంది. మేము ఊర్లో పెరిగినం. హరీష్ రావు.. శ్రీధర్ బాబుకి ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. ప్రజా భవన్...ప్రజలది. మేము వ్యక్తిగత ప్రయోజనాల కోసం

వాడటం లేదు. పాత పది జిల్లాలలో ప్రజలకు వివరించేలా సమావేశాలు పెట్టండి. కడియం శ్రీహరి.. కేకే.. కోదండరాం లాంటి వాళ్ళు చర్చ చేయండి. ఏపీ సీఎం వరద జలాల తీసుకు పోతాం అంటున్నారు. మా నల్గొండ కు..రంగారెడ్డి కి వరద జలాల మేము తీసుకుపోతే మీకు ఏం నష్టం. వరద జలాల లెక్క తేల్చి వాడుకుందాం. మేము వాడుకున్నాకా వరద ఉందా..బురద ఉందా అని తెలుస్తుంది. కాళేశ్వరం కూలింది కాబట్టి మీకు వరద కనిపిస్తుంది. మీకు ఇన్ఫ్లుయెన్స్ ఉంది కదా అని మోడీ దగ్గరికి పోతా అంటే ఎలా? డైరెక్ట్ సుప్రీం కోర్టు కేసులు తీసుకోదు. మేము మా బాధ చెప్పుకుంటున్నాం. ఏది కాదన్నప్పుడు మా వ్యూహం మాకు ఉంటదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్ అరెస్టు

(మొదటి పేజి తరువాయి)

హైదరాబాద్‌లో నిర్వహించిన ఐపిఎల్ మ్యాచుల సందర్భంగా ఎస్ఆర్‌హెచ్, హెచ్‌సిఎ మధ్య టికెట్ల విక్రయంలో వి వాదం నెలకొన్న విషయం తెలిసిందే. మ్యాచ్ సందర్భంగా తమ కు టికెట్స్ కేటాయించలేదని సన్ రైజర్స్ టికెట్ కౌంటర్‌కు హెచ్‌సిఎ తాళం వేసింది. దీనిని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తీవ్రంగా పరిగణించింది.

తాము హైదరాబాద్‌లో నిర్వహించే మ్యాచ్‌లను రద్దు చేసుకుంటామని ప్రకటించింది. దీంతో ఈ ఘటనపై విజిలెన్స్ ఎంక్వయిరీకి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. టికెట్ల కోసం ఎస్ఆర్‌హెచ్ యజమాన్యాన్ని హె చ్‌సిఎ అధ్యక్షుడు ఇబ్బందులకు గురిచేసినట్లు దర్యాప్తు లో నిర్ధారణ అయినట్టు తెలిసింది. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం పది శాతం టికెట్లను మాత్రమే హెచ్‌సిఎకు ఉచితంగా కేటాయించింది. దీనికి అదనంగా మరో 10 శాతం టికెట్లు కావాలని హెచ్‌సిఏ డిమాండ్ చేయగా అధికారికంగా హెచ్‌సిఎ ద్వారా కోరితే టికెట్లు ఇచ్చేందుకు ఎస్ఆర్‌హెచ్ అంగీకరించింది. అయితే అనధికారికంగా తనకు వ్యక్తిగతంగా పది శాతం టికెట్లు కావాలని జగన్మోహన్ డిమాండ్ చేసినట్టు దర్యాప్తులో తేలినట్టు సమాచారం. మొత్తంగా 30 శాతం టిక్కెట్లు కావాలని సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను హెచ్‌సిఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు బెదిరించినట్లు తేలింది.

దీంతో మ్యాచ్‌ల సందర్భంగా జగన్మోహన్‌రావు తమను ఇబ్బందులకు గురిచేశారని సన్ రైజర్స్ ఆరోపించింది. మ్యాచ్ సందర్భంగా విఐపి గ్యాలరీలకు హెచ్‌సిఏ తాళాలు వేసి ఇబ్బందులకు గురి చేసిన విషయం కూడా వాస్తవమేనని విజిలెన్స్ విచారణలో తేలింది. దీంతో హెచ్‌సిఏపై చర్యలకు విజిలెన్స్ సిఫారసు చేసింది. హైదరాబాద్ లో రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంను ఐపీఎల్ మ్యాచ్ నిర్వహించడానికి హెచ్‌సిఏకు ఒక్కో మ్యాచ్‌కు రూ. కోటి చెల్లించినప్పటికీ తమను ఇబ్బందులకు గురి చేయడం పట్ల జగన్మోహన్‌రావు పై సన్ రైజర్స్ ఫిర్యాదు చేయడం, దీనిపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశించడం, అది తన దర్యాప్తు పూర్తి చేసి సిఐడికి అప్పగించడంతోవారి దర్యాప్తు ఆధారంగా సిఐడి అధికారులు జగన్మోహన్‌రావుతో పాటు మరొకరిపై కేసు నమోదు చేసిఅరెస్టు చేసినట్టు పేర్కొన్నారు. ఇదే వివాదం కాకుండా హెచ్‌సిఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావు పలు వివాదాల్లో ఇరుక్కున్నారు. ఈయన ఎన్నికపై కూడా కోర్టులో పిటిషన్లు దాఖలు అయిన విషయం తెలిసిందే.

# స్థానిక ఎన్నికలు.. బీసీ రిజర్వేషన్లు!

నేడు క్యాబినెట్ భేటీలో చర్చ
ప్రధానంగా వీటిపైనే
గవర్నర్ ద్వారా ఆర్డినెన్స్, జీవో జారీకి అవకాశం!
బనకచర్ల, రాజీవ్ యువ వికాసంపైనా చర్చ

హైదరాబాద్, **జూలై9(జర్నలిస్ట్ వార్త):**
రాష్ట్ర మంత్రివర్గం గురువారం భేటీకానుంది. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో పలు అం శాలను క్యాబినెట్ చర్చించనుంది. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చించనున్నారు. హైకోర్టు ఇచ్చిన గడువు మేరకు వారం రోజుల్లో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేయాల్సి ఉంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం అన్ని వర్గాల రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. అయితే బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఇటీవలే అసెంబ్లీలో బిల్లును ఆమోదించి, కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. ఇది కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో బీసీ రిజర్వేషన్లను ఎలా అమలు చేయాలన్న అంశంపై సర్కారు మల్లగుల్లాలు పడుతోంది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో గవర్నర్ ద్వారా ఆర్డినెన్స్‌ను జారీ చేయించి, జీవోను తీసుకురావాలని యోచిస్తోంది. దీనిపై క్యాబినెట్‌లో చర్చించి, ఒక నిర్ణయానికి రానున్నారు. వివాదాస్పదమైన బనకచర్ల ప్రాజెక్టుపైనా క్యాబినెట్‌లో చర్చించనున్నారు. నికరజలాలు కాకుం డా సముద్రంలో వృథాగా కలిసే వరద నీటిని తెలుగురాష్ట్రాలు వినియోగించుకుందామం టూ ఏపీ సీఎం చంద్రబాబు సూచిస్తున్నారు. అయితే గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతింటాయని రాష్ట్ర ప్రభుత్వం వాదిస్తోంది. ఈ నేపథ్యంలో బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవడంపై క్యాబినెట్‌లో చర్చించనున్నారు. రాజీవ్‌యువ వికాసం పథకంపైనా చర్చ జరిగే అవకాశముంది. దీని కింద నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరించినా లబ్ధిదారులను ఖరారు చేయలేదు. వైద్య కళాశాలలకు మౌలిక సదుపాయాల కల్పన అంశం కూడా చర్చకు రానుంది.

గత క్యాబినెట్ సమావేశాల్లో చర్చకు వచ్చి న అంశాలను కూడా గురువారం జరగనున్న సమావేశంలో చర్చించనున్నారు. తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు తీరును సమీక్షించనున్నారు. ఈ మేరకు క్యాబినెట్ సమావేశాల్లో తీసుకుంటున్న నిర్ణయాలను ఎప్పటికప్పుడు సమీక్ష చేసి వాటి అమలును పర్యవేక్షించాల ని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే ఇప్పటి వరకు మంత్రి మండలి తీసుకున్న సుమారు 300లకుపైగా నిర్ణయాలను ఆయా శాఖల వారీగా ఎంత మేర అమలు చేశారనే దానిపై బుధవారం ప్రభుత్వం నివేదిక తెప్పించుకున్నట్లు తెలిసింది. సచివాలయం, మంత్రివర్గస్థాయిలో నిర్ణయాలు, ఆదేశాలు 90శాతంపైగా అమలైనా.. జిల్లా స్థాయి లో అమలు ఆశించిన పురోగతి కనిపించడం లేదని ఉన్నతాధికారులు గుర్తించారు. ఈ వివరాలపై నేటి క్యాబినెట్ సమావేశంలో ప్రత్యేకం గా చర్చించే అవకాశమున్నట్లు సమాచారం.

# 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు ఎన్ఎంసీ గ్రీన్ సిగల్

(మొదటి పేజి తరువాయి)

44 మంది సీనియర్ ప్రొఫెసర్లకు, అడిషనల్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లుగా ప్రమోషన్లు ఇస్తూ వారందరికీ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రిన్సిపాల్స్‌గా, టీచింగ్ హాస్పిటళ్లకు సూపరింటెండెంట్లుగా నియమించింది. అసోసియేట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న 278 మందికి ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పించింది. ఈ ప్రమోషన్లతో అన్ని కాలేజీల్లో ప్రొఫెసర్ల కొరత, డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీల సమస్య తీరనున్నది.

అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న సుమారు 231 మందికి అసోసియేట్ ప్రొఫెసర్లుగా ప్రమోషన్లు ఇచ్చేందుకు ఇప్పటికే చర్యలు ప్రారంభించింది. అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్, అడిషనల్ డీఎంఈ వంటి పోస్టులను నేరుగా రిక్రూట్ చేసుకునే అవకాశం లేకపోవడంతో ప్రమోషన్ల ద్వారా ఈ పోస్టులను భర్తీ చేస్తున్న సంగతి తెలిసిందే. 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను నేరుగా భర్తీ చేసేందుకు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇటీవలే నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇవిగాక సుమారు మరో 714 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఈ అంశాలన్నీ మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు ఎన్ఎంసీకి వివరించారు. దీనికి ఎన్ఎంసీ సంతృప్తి వ్యక్తం చేసింది. కొన్ని టీచింగ్ హాస్పిటళ్లలో బెడ్ల సంఖ్య తక్కువగా ఉందని ఎన్ఎంసీ గుర్తించగా, 21 టీచింగ్ హాస్పిటల్స్‌లో కలిపి సుమారు 6 వేలకుపైగా బెడ్లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్టు అధికారులు తెలిపారు. ప్రతి కాలేజీ పర్యవేక్షణకు మెడికల్ కాలేజీ మానిటరింగ్ కమిటీ(ఎంసీఎంసీ)లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలు అన్ని కాలేజీల్లో పర్యటించి, కాలేజీల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. రాష్ట్రంలో 2022 నుంచి 2024 మధ్యలో ఒకేసారి 25 కాలేజీలు ఏర్పాటైన తీరును అధికారులు ఎన్ఎంసీకి వివరించారు. అన్ని కాలేజీలు, వాటి అనుబంధ టీచింగ్ హాస్పిటళ్లకు భవనాలను నిర్మిస్తున్న విషయాన్ని తెలియజేశారు. భవన నిర్మాణ పనుల పురోగతిని ఎన్ఎంసీ పరిశీలించింది. అన్ని పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసుకుని.. విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించింది. 4 నెలల్లో పూర్తిస్థాయిలో అన్ని సమస్యలను పరిష్కరించుకోవాలని ఎన్ఎంసీ సూచించింది. ఈ మేరకు అన్ని కాలేజీలకూ పర్మిషన్లను యథావిధిగా కొనసాగిస్తున్నట్టు స్పష్టం చేసింది.

త్వరలో నీట్ రాష్ట్ర ర్యాంకులు

ఎన్ఎంసీ గ్రీన్ సిగల్ నేపథ్యంలో ఎంబీబీఎస్ కౌన్సిలింగ్ ప్రక్రియను ప్రారంభించేందుకు కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ సిద్ధమవుతోందని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి త్వరలోనే నీట్ స్టేట్ ర్యాంకులను విడుదల చేయనున్నారు. ఆ తర్వాత, మెడికల్ కౌన్సిలింగ్ కమిటీ షెడ్యూల్ ప్రకారం కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభించనున్నారు.

## ఈ నెల 17న ఒక్క రైలును కూడా కదలనివ్వం: కవిత

**42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించాలన్న కవిత**
**ఎన్డీయేలో బీసీ వ్యతిరేకత పాతుకుపోయిందని విమర్శ**
**స్థానిక ఎన్నికల్లో తెలంగాణ జాగృతి పోటీ చేయదని స్పష్టీకరణ**



హైదరాబాద్, **జూలై9(జర్నలిస్ట్ వార్త):**
బీసీ రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వంతో ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమవుతున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17న తలపెట్టిన 'రైల్ రోకో'ను విజయవంతం చేస్తామన్నారు. ఆ రోజు డెక్కన్ నుంచి ఢిల్లీ వైపు ఒక్క రైలును కూడా కదలనివ్వబోమని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిలో బీసీ వ్యతిరేకత పాతుకుపోయిందని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. తాను ఓబీసీ అని చెప్పుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, ఇప్పుడు బీసీ వర్గాలకు న్యాయం చేసే గొప్ప అవకాశం వచ్చిందని కవిత అన్నారు. తెలంగాణ పంపిన బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించేలా ఆయన చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 243(డి) ప్రకారం, పెంచిన రిజర్వేషన్లను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి అధికారం ఉందని, కేవలం ఒక జీవో జారీ చేస్తే సరిపోతుందని ఆమె గుర్తుచేశారు. ఇదే క్రమంలో, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ జాగృతి పోటీ చేయబోదని, బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని కవిత స్పష్టం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా గెలుపే ధ్యేయంగా పనిచేయాలి



**పర్వతగిరి/జూలై9(జర్నలిస్ట్ వార్త):** స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా గెలుపే ధ్యేయంగా పనిచేయాలని గ్రామ ఇన్చార్జిలు గా బోయినపల్లి యుగంధర్ రావు, మాజీ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఏనుగల్ గ్రామ శాఖ అధ్యక్షులు మాసాని వెంకట్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయుగా ముఖ్య అతిథులుగా గ్రామ ఇన్చార్జిలు గా బోయినపల్లి యుగంధర్ రావు, మాజీ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలోని మాజీ సర్పంచులు ఎంపీటీసీలు సీనియర్ నాయకులు ఉద్యమకారులు కార్యకర్తలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కలిసి గెలుపే లక్ష్యంగా మళ్ళీ టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చేవరకు పనిచేయాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కోల మల్లయ్య, డాక్టర్ లింగమూర్తి, మాజీ ఉపసర్పంచ్ లు సతీష్ రావు, పెండ్లి రమేష్, బూత్ కన్వీనర్లు మాసాని రవీందర్, దాసరి యాదగిరి, కనిగాంటి రవీందర్, బుక్క కుమారస్వామి, మాసాని కమలహాసన్, నాయకులు కర్ణాకర్ రావు, దుడ్డు మహేందర్, కానిగంటి తిరుపతి, నల్లపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వేలేరులో మనంగా ఇందిరా మహిళా శక్తి నంబరాలు.

**సమాజంలో మహిళలు ఆర్థికంగా స్థిరపడినప్పుడే అత్యున్నద హెూదాలభిస్తుంది. - ఎపిఎం తోట జయసుధ.**





**వేలేరు/జులై9(జర్నలిస్ట్ వార్త):**తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న సంక్షేమపథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎపిఎం తోట జయసుధ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలకేంద్రంలోని వివిధ గ్రామాలలోని మహిళలు ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించగా వేలేరు మండలకేంద్రంలోని రైతువేధికలో వేలేరు మండలమహిళానమాఖ్య ఎపిఎం తోట జయసుధ ఆధ్వర్యంలో మనంగా ఇందిరా మహిళాశక్తి సంబరాలు నిర్వహించారు ఈసంధర్భంగా ఎపిఎం మాట్లాడుతూ నేడుమహిళలు వంటింటి కుందేలులాగా ఇంటికే పరిమితం కాకుండా అన్నిరంగాలలో రాణిస్తున్న సంగతి తెలిసిందే ఐనా రాష్ట్రప్రభుత్వం మారుమూల ప్రాంతాల మహిళలు ఆర్థికంగా స్థిరపడాలనే ఉద్దేశంతో మహిళాసంఘాలకు ఋణాలు మంజూరు చేయడం జరుగుతోందని ఈసదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిసిలు, సిఎలు, మహిళాసంఘాల సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య.

**మండల విద్యాశాఖ అధికారి మొగిలిచెర చంద్రమౌళి.**



**వేలేరు/జులై9(జర్నలిస్ట్ వార్త)**:వేలేరు మండలంలోని గొల్లకిష్టంపల్లిలో ప్రభుత్వ పాఠశాలను హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు మండలవిద్యాశాఖ అధికారి మొగిలిచెర్ల మంద్రమౌళి బుధవారం ప్రారంబించారు. ఈసంధర్భగా వారు మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలలోనే అర్హులైన ఉపాధ్యాలచే విధ్యబోధన జరుగుతోంది కాబట్టి నాణ్యమైన విధ్య లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండలకాంప్లెక్స్ హెచ్ఎం జ్ఞానేశ్వర్, గ్రామకార్యదర్శి ఉమకేశ్వర్,సిఆర్పి శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాస్యత పై జూనియర్ కళాశాల నందు అవగాహన కార్యక్రమం.



బయ్యారం/జులై9(జర్నలిస్ట్ వార్త)ప్రభుత్వ జూనియర్ కళాశాల బయ్యారంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శ్రీ హరి ప్రసాద్ ,భాస్కర్ , అమర్నాథ్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులని ఉద్దేశించి బ్యాంకులలో జరిగే మోసాల గురించి మోసాలు ,బ్యాంకులో జరిగే ఎటువంటి ట్రాన్జక్షన్స్ బ్యాంకులో అకౌంట్ నుండి అమౌంట్ కట్ కావడం, ఓటీపీలను బయటకు చెప్పకూడదని, ఆర్థిక నేరాల , సైబర్ క్రైమ్ ల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కుమార్ స్వామి సార్ , ఎన్ఎస్ఎస్ పి ఓ కే సంతోష్ , అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి అధికారులకు ఓటరు జాబితా శిక్షణ



**వేలేరు/జులై9(జర్నలిస్ట్ వార్త):**స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వేలేరు మండలంలోని బూత్ స్థాయి అధికారులకు బుధవారం మండలకేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో ఓటరు జాబితా శిక్షణకార్యక్రమం మండలతహశీల్దార్ హెచ్ కోమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅథిధిగా స్టేషనన్ఘార్ ఆర్డిఒ డిఎన్ వెంకన్న హాజరై బూతాయి అధికారుల శిక్షణా తరగతులను పర్యవేక్షించగా ట్రైనర్లు రమేష్ రాజేందర్ లు బూత్ స్థాయి అధికారులకు ఓటరు జాబితా నవీకరణ, నమోదులో జాగ్రత్తలు, తప్పుడు నమోదుల తొలగింపు, ఓటర్లనమోదు అంశాలపై సవివరంగా శిక్షణ ఇచ్చారు కార్యక్రమంలో ఆర్డిఒ వెకన్న, తహశీల్దార్ కోమి, ఎంఇఒ చంద్రమౌళి, ఆర్ ఐ సురేందర్, మాస్టర్లు రమేష్, రాజేందర్, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు....

**ఎర్రబెల్లిలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి....**

వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలమేరకు లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు ఆరఐ సురేందర్,గ్రామకాంగ్రేస్ పార్టీ నాయకులు ఆరుగురు లబ్దిదారులకు చెక్కుల పంపిణీ చేశారు కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సురేందర్, కాంగ్రేస్ పార్టీనాయకులు ముద్దసాని వరుణ్ కుమార్, కాలేరు శ్రావణ్, దస్తరి శ్రావణ ్జమార్, నలివెల దిలివ్, దయాకర్, ప్రవీణ్కుమార్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని కాని పార్టీ లోని నాయకులపై..

## వ్యక్తిగతంగా విమర్శిస్తే ఖబర్దార్ బి ఆర్ ఎస్ నాయకులారా. ..!

**విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ నాయక్ .**





**బయ్యారం/జులై9(జర్నలిస్ట్ వార్త):**పాలనాపరంగా ప్రతిపక్ష పార్టీ అధికార పార్టీని విమర్శించడంలో తప్పు లేదని వ్యక్తిగతంగా వ్యక్తిగత దూషణలతో నిత్యం వాట్సాప్ లలో చెక్కర్లు కొడుతూ, మా నాయకుడి, మనోభావాలను దెబ్బతీస్తే ఖబర్దార్ ...అంటూ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ నాయక్ మండిపడుతూ బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులను హెచ్చరించారు. బుదవారం కోదండరామ ఆలయ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ ముఖ్య నాయకుల విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకులు అధికారంలో ఉన్నన్ని రోజులు, సీతారామ ప్రాజెక్టు బయ్యారం చెరువు తీసుకువచ్చేందుకు ఏమి చేశారని, నీ డిపిఆర్ఓ ఎక్కడ పెట్టావని, మాజీ శాసనసభ్యులు బాణోత్ హరిప్రియ ను ప్రశ్నించారు సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మండల అభివృద్ధికి సుమారుగా 30 కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి అభివృద్ధిలో నడిపిస్తున్నారని తెలిపారు. దుమ్ముగూడెం ప్రాజెక్టు నుండి నీటిని తీసుకువచ్చేందుకు స్థానిక ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో ముఖ్యమంత్రిని ఇతర ముఖ్య శాకల మంత్రులను కలుస్తూ వినతి పత్రాలు ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో బయ్యారం చెరువుకు దుమ్ముగూడెం ప్రాజెక్టు నీటిని తరలించేందుకు కృషి చేస్తున్నామని, రైతులకు రెండు పంటలు నీరు అందించడమే కాంగ్రెస్ ప్రజా పాలన లక్ష్యం అని తెలిపారు. హరిప్రియ ఎన్ని పార్టీ లు మారి టికెట్ లు కొని పోటి చేయలేదా...మీరు పార్టీ లు మారితే సొక్కం...మీము మారితే దొంగలమా... ప్రజలకు అందరికి తెలుసునని,బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులపై,వ్యక్తి గతంగా, అవాకులు ,చవాకులు పేలితే, ఇకనుండి సహించేది లేదని, తమ పద్ధతి మార్చుకొని, మెలగాలని ,లేనియెడల తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.అనంతరం బయ్యారం సొసైటీ చైర్మన్ ఆధ్వర్యంలో మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మిక్కు నాయక్, లింగా నాయక్, సుధాకర్ నాయక్ ,రవి నాయక్, రాము నాయక్, ఉపేందర్ , వీరభద్రం,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో దుక్కిటెద్దు మృతి



**పర్వతగిరి/జూలై9(జర్నలిస్ట్ వార్త):**
మండల కేంద్రానికి చెందిన జూలపెల్లి దేవేందర్ రావు ఎద్దు రక్షణ లేని ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తో బుధవారం మృతి చెందిందని బాధితులు తెలిపారు. దాని విలువ రూ. 70 వేలు ఉంటుందని ప్రభుత్వపరంగా తనను ఆదుకోవాలని రైతు విలపిస్తూ కోరాడు.

## మడేలయ్య స్వామి గుడి నిర్మాణానికి లక్ష విరాళం



**రాయపర్తి/జులై9(జర్నలిస్ట్ వార్త):** రాయపర్తి మండలం మైలారం గ్రామంలో రజక కులస్తుల ఆరాధ్య దైవం మడేలయ్య గుడి నిర్మాణానికి బుధవారం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఒక లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమం లో రజక సంఘము నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో తగ్గిన ఎంపీటీసీ స్థానాలు...

**సత్తుపల్లి)జూలై9(జర్నలిస్ట్ వార్త):**
ఖమ్మం జిల్లాలో ఎంపీటీసీ ల సంఖ్య తగ్గింది. ఎలా అంటే గత ఎన్నికలలో 289 స్థానాలు ఉండగా ప్రస్తుతం 284 కు తగ్గాయి. జిల్లాలో కల్లూరు,ఎదులపురం మున్సిపాలిటీ లు గా ఏర్పడటం తో వీటి సంఖ్య తగ్గింది.ఇంతకుముందు కల్లూరు లో 18ఎంపీటీసీ స్థానాలు ఉండేవి అవి ఇప్పుడు 5స్థానాలు తగ్గడం తో 13 స్థానాల తో అధికారులు డ్రాఫ్ట్ నోటిఫికేషన్ జారీ చేశారు. అటు ఎదులాపురం లోని గ్రామాలన్నీ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి రావడం తో పెద్దగా ఎంపీటీసీ ల సంఖ్య మారలేదు.

## మానవత్వాన్ని చాటుకున్న కొండూరు గ్రామస్తులు

**-కులమతాలకు సంబంధాలు లేకుండా అంత్యక్రియలు జరిపించిన వైనం**



**రాయపర్తి/జులై9(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లాలో మానవతం వెళ్ళు విరిసింది. మనిషి మరణానికి కులమతాలు ఏంటని మానవతా దృక్పథంతో గ్రామస్తులు ఏకమై ఎవరు లేని బుడిగా జంగాల కులస్తుడికి కలిసి కట్టుగా అంత్యక్రియలు నిర్వహించిన సంఘటన పలువురిని కాల్చి వేసింది..మనిషి పుట్టుక గొప్ప విషయం కానీ కుల మత ప్రాంతీయ భేదాలతో ఒకరిపై ఒకరు విషం చిమ్ముతున్న రోజుల్లో అన్ని పక్కన పెట్టీ మనం మనుషులం అనే అంకిత భావతంతో ఆ గ్రామస్తులు కలిసి చేసిన పనిని చూసి పలువురు ఆ గ్రామ ప్రజలకు అభినందిస్తున్నారు.వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్ల రాయపర్తి మండలం కొండూరు గ్రామంలోనీ ప్రభుత్వ పాఠశాలకు ఎదురుగా కొన్ని సంవత్సరాలుగా ఆగ్రామన్ని తమ ఉపాధిగా మలచుకొని తెల్లవారు జామున తన తంబురాతో ఊరిని మేలుకొలుపే బుడిగా జంగాలా వ్యవస్థకు చెందిన వ్యక్తి అకాల మరణం చెందటంతో దిక్కు తొచనీ స్థితిలో రోడ్డు పక్కనే పడుకో బెట్టి నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు.చనిపోయిన వ్యక్తి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉండగా రోజు ఇంటింటికి వెళ్లి తిరిగి భిక్షం అడుక్కుంటే కానీ కడుపు నిండని ఆకుంటుంబాన్ని చూసి గ్రామస్తులు కంటతడి పెట్టారు.రోడ్డుపక్కన శవంతో రాత్రంతా నిధురించిన ఆ కుటుంబ సభ్యులను చూసి చలించిపోయిన ఆగ్రమస్తులు చందారుపాకంగా దాదాపు 35 వెయ్యిల రూపాయలను జమ చేసి అతనికి అంత్యక్రియలను ఘనంగా నిర్వహించారు.

## నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి

**- వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య**




**రాయపర్తి/జులై9(జర్నలిస్ట్ వార్త):**నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో వర్ధన్నపేట డివిజన్ పరిధిలోని ఎస్ఐ లతో క్రైమ్ మీటింగ్ ను ఏర్పాటు చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసిపి నర్సయ్య మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అన్నారు.గ్రామాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం నిఘా పెట్టాలని కోరారు.అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూడాలని కోరారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సీఐ శ్రీనివాసరావు,పాలకుర్తి సీఐ జానకి రామ్ రెడ్డి,రాయపర్తి ఎస్ ఐ రాజేందర్,వర్ధన్నపేట ఎస్ఐ చందర్,జఫర్ ఘడ్ ఎస్ఐ రాంచరణ్,పాలకుర్తి ఎస్ఐ పవన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు పట్ల అవగాహన పెంచుకోవాలి

## :,తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ




**తల్లాడ/జులై9(జర్నలిస్ట్ వార్త):** మండల పరిధిలో సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని జాగ్రత్తపడాలని ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపారు. బుధవారం తల్లాడ పట్టణంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎస్సై మాట్లాడుతూ సులభంగా డబ్బులు సంపాదించడానికి, సైబర్ మోసాలు పాల్పడడానికి అనేక అప్లికేషన్లు తయారుచేసి వాట్సాప్ లో పెడుతున్నారని వీటి పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త పడాలని అన్నారు, మనకు తెలియని నెంబర్ నుండి ఫోన్ చేసిన, వీడియో కాల్ చేసిన, వాటిని స్పందించకుండా, ఉండాలని తెలిపారు. ఏదైనా మోసం జరిగినట్టు తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులను సంప్రదించాలని అంతేకాక వెంటనే 1930 ఈ ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. సిబిఐ, సిఐడి, పోలీస్ శాఖ అని చెబుతూ ఎవరైనా ఫోన్ చేసే బెదిరిస్తే కంగారు పడకుండా, స్థానిక పోలీసులు దృష్టికి తీసుకురావాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ నరేష్, హరిదాసు, లక్ష్మణ్, హోంగార్డు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట అంబేద్కర్ సెంటర్ లో

# మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు

## -జనగాం లక్ష్మణ్




**నర్సంపేట/జూలై9( జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట పట్టణంలో బుధవారం అంబేద్కర్ సెంటర్ కూడలియందు జనగాం లక్ష్మణ్ ఆధ్వర్యంలో మంత్రి ధనసరి సీతక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి స్వీట్ మిఠాయి పంపిణి చేసి సీతక్క ఆరోగ్యంగా సుఖ సంతోషంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జనగాం లక్ష్మణ్, వాసం కుమారస్వామి ఈసం మధుసూదన్ మెరుగు శ్రీనివాస్ లక్ష్మీనారాయణ చుంచా లక్ష్మీనారాయణ హైమ ఇర్ప పుల్లమ్మ పోడెం రాణి మల్లెల రజిత చాట్ల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ ఎస్పీ శ్రీ నరేష్ కుమార్ గారికి అతి ఉత్కృష్ట సేవా పథకం



**భూపాలపల్లి/జూలై9(జర్నలిస్ట్ వార్త):** గత 34 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలందిస్తున్న భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ అంగోత్ నరేష్ కుమార్ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అందించే అతి ఉత్కృష్ట సేవా పతకానికి ఎంపికయ్యారు.పోలీసు శాఖలో 1991లో ఎస్ఐ గా ఎ%శీ%పికయిన నరేష్ కుమార్ అంచలంచెలుగా ఎదిగారు. 2006లో సీఐగా పదోన్నతి పొందారు. 2017లో డీఎస్పీగా ప్రమోషన్ పొంది, మహబూబాబాద్, మామునూర్ ఏసీపీ గా విధులు నిర్వర్తించారు. 2023 లో అడిషనల్ ఎస్పీ గా పదోన్నతి పొంది, ఖమ్మం పోలీసు కమిషనరేట్ లో అడిషనల్. డీసీపీగా విధులు నిర్వర్తించారు, తాజాగా భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ గా విధులు నిర్వహిస్తున్నారు. సమర్థవంతమైన ఇన్వెస్టిగేషన్ తో నిందితులకు జీవిత ఖైదు పడే విధంగా కృషి చేయడంతో నరేష్ కుమార్ గారిని ప్రభుత్వం ఈ పథకానికి ఎంపిక చేసింది.

ఇంతకు ముందు నరేష్ కుమార్ సేవా పథకం, కఠిన సేవా పథకంతో పాటు, ప్రెసిడెంట్ గ్యాల%శీ%టరీ మెడల్ ను అందుకున్నారు. తాజాగా అతి ఉత్కృష్ట సేవా పథకానికి

ఎంపికైన అదనపు ఎస్పీ నరేష్ కుమార్ ని జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్ బుధవారం అభినందించారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

## కన్నాయిగూడెం పిహేచ్ సి, వైద్యాధికారి డా, అభినవ్,





**కన్నాయిగూడెం/జులై9,(జర్నలిస్ట్ వార్త):** కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చిట్యాల గ్రామంలో ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ అభినవ్, ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఇంటింటి సర్వే చేసి, రక్త, వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది, 52, మందిని పరీక్షించగా 12, మందికి రక్త పరీక్షలు చేయగా మలేరియా నెగిటివ్ గానే ఉండగ ఇద్దరినీ బీపీతో బాధపడే వారిని మరియు థైరాయిడ్ తో బాధపడే వారిని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి రిఫర్ చేయడం జరిగింది, పాఠశాలను సందర్శించి విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పోషకాహార విలువలను గురించి వివరించడం జరిగింది, నీతి అయోగ్ రవీష్, హెల్త్ ఎడ్యుకేటర్ సుజాత ఫార్మసిస్ట్ ఆఫీసర్ శారద, ఎన్సిడి నర్సింగ్ ఆఫీసర్ అజ్మీర, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు,

# విద్యుత్ వ్యతిరేక చట్టాన్ని రద్దు చేయాలి

## కే టీ పీ పి ఉద్యోగులు జే ఏ సి కార్మికులు




**గణపురం/జూలై9(జర్నలిస్ట్ వార్త):** దేశవ్యాప్త ఒక్కరోజు సార్వత్రిక సమ్మెలో భాగంగా,విద్యుత్ సంస్థల ప్రవేటికరనను నిరసిస్తూ గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ ముందు విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొనారు, విద్యుత్ ఉద్యోగులు.ఈ సందర్భంగా వారు నిరసన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే నిలిపివేయాలని విద్యుత్ సంస్థలను ప్రైవేటుపరం చేయవద్దంటూ విద్యుత్ వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మెలో పాల్గొన్నట్లు తెలిపారు కే.టి.పీ.పీ ఉద్యోగుల జేఏసీ,కార్మికులు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ధ్యేయం

## అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి



**నర్సంపేట/జూలై9(జర్నలిస్ట్ వార్త):**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. బుధవారం నర్సంపేట మున్సిపల్ కార్యాలయంలో మెక్ మా ఆధ్వర్యంలో మహిళలను చైతన్య పరచడం కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ మహిళలోకాన్ని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం కోసం ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందన్నారు.ఈ యొక్క కార్యక్రమాన్ని మహిళా లోకం అందరు కూడా వినియోగించుకుని వ్యాపారవేత్తలుగా ఆర్థికంగా బలపడాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగంలో కూడా సబ్సిడీపై కోళ్ల పెంపకం పాల డైరీల నిర్వహణ, ఆర్టిసి బస్సులను మహిళా సంఘాలకు అద్దెకివ్వడం వడ్డీ లేని రుణాలను అందించడం తదితర అనేక కార్యక్రమాలను ప్రభుత్వం తీసుకువచ్చిందని,ఇవన్నీ కూడా మహిళా సంఘాలు ఉపయోగించుకొని ఆర్థికంగా బలపడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్ ఆధ్వర్యంలో కళాకారులు తాళ్ల సునీల్ పడిదం రాజేందర్ గాదెపాక బాబు కళా ప్రదర్శనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాట భాస్కర్, మెక్మా డఎంసీ రేణుక, ఏ డి ఎం సి.వహీదా, యూనియన్ బ్యాంక్ మేనేజర్ భాలాజీ, డిస్టిక్ ఆర్పో జీవన్, టిఎల్ఎఫ్ అధ్యక్షులు టీవీఎస్ అధ్యక్షులు, టిఎల్ఎఫ్ ఓబీ లు, ఆర్ పి లు స్రవంతి సునీత పద్మ, రమా అనిత హేమ భాగ్య జ్యోతి నూకల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి**

**అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి**

**కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**సర్వత్రిక సమ్మె సక్సస్**




**నర్సంపేట/జూలై9(జర్నలిస్ట్ వార్త):** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నర్సంపేట పట్టణంలో ఆల్ ట్రేడ్ యూనియన్ సీఐటీయూ, బి ఆర్ టి యు , ఏఐటీయూసీ, ఏ ఐ ఎఫ్ టి యు న్యూ, ఐ ఎఫ్ టి యు , టి యు సి ఎల్. సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు కూడలి నుండి జయలక్ష్మి సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అధ్యక్షతన బుధవారం సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ టి యు. న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మోడం మల్లేశం, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఇసంపెల్లి బాబు,ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి గుంపెల్లి మునీశ్వర్, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పంజాల రమేష్ హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ.మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నో త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు బడా పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా కార్మిక చట్టాల సవరణ చేయడం సరికాదని రోజుకు ఎనిమిది గంటల పని విధానానికి స్వస్తి పలికి 10 గంటలు పని చేయాలని చెప్పడం కార్మిక వర్గాన్ని శ్రమదోపిడి కి గురి చేయడమని ఆవేదన వ్యక్తం చేశారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని రైతులపై బలవంతంగా రుద్దుతున్న నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెకు మద్దతుగా సిపిఎం, సిపిఐ పార్టీలు మద్దతు తెలిపి ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ ,ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లలిత, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గడ్డం సమ్మయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు హనుమకొండ శ్రీధర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బాలకృష్ణ,సీఐటీయూ పట్టణ కార్యదర్శి రాజు, మున్సిపల్ యూనియన్ యశోద, ఆశా యూనియన్ సుజాత, ఏ ఎఫ్ టు యు నాయకులు జనార్ధన్ రమేష్, ఏఐటీయూసీ నాయకులు గోవర్ధన చారి, ఎడ్ల నాగులు, కొత్తగట్టు నరసింహం, కిషోర్, కనకమల్లు, సిపిఐ కార్యవర్గ సభ్యుడు అక్క పెల్లి రమేష్, ఐ ఎఫ్ టి యు నాయకులు సుమన్ మొగిలి బాలు కృష్ణ మల్లయ్య స్వరూప పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి అడ్డురి రాజు,జిల్లా నాయకులు కట్టన్న తదితరులు పాల్గొన్నారు

# బిజెపి నిరంకుశ విధానాలను వ్యతిరేకించండి

## కన్నాయిగూడెం తాహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా -సమ్మెకు సిఐటియు, టిఏజిఎస్, ఎస్ఎఫ్ఐ మద్దతు




**కన్నాయిగూడెం/జులై9(జర్నలిస్ట్ వార్త):** దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం కన్నాయిగూడెం తాహశీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు, కన్నాయిగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం తాహశీల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టి,ఎ,జి,ఎస్) రాష్ట్ర కమిటీ సభ్యులు జజ్జెర దామోదర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి, ఎల్ రవి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు, దేశంలో 29 కార్మిక చట్టాలను సవరిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలు అవ లంబిస్తుందని మండిపడ్డారు, నాలుగు లేబర్ కోడ్ తీసుకువచ్చి కార్పొరేట్ అనుకూల విధానాలు అనుసరిస్తుందని ఆరోపించారు, 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 10 గంటల పని విధానం తీసుకువచ్చిందని కనీస వేతన చట్టం సవరించి రోజుకు 178, రూపాయలతో సగటు మనిషి జీవించాలని అనడం ప్రభుత్వ దివాలా కోరుతనానికి నిదర్శనమన్నారు. సంఘం పెట్టుకునే హక్కు లేకుండా రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి ప్రాథమిక హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం (టి,ఎ,జి,ఎస్) మండల నాయకులు కోరం చిరంజీవి, ఆశ, అంగన్వాడీ, కార్మికులు పార్వతి, సమ్మక్క, నాగలక్ష్మి, నలభై మందికి పైగా ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బుల్లెట్ బండిపై పదివేల కిలోమీటర్ల ఆధ్యాత్మిక యాత్ర

## పూర్తిచేసిన ప్రవీణ్ కుమార్ శాస్త్రి -అభినందించిన సృజన సేవా సంస్థ





**సత్తుపల్లి/జూలై9(జర్నలిస్ట్ వార్త):** భారత దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలను బుల్లెట్ బండిపై చుట్టి రావాలన్నది ఆ యువకుని చిరకాల తపన. తన తపనను ఇటీవలే పూర్తి చేసుకున్నాడు సత్తుపల్లి నివాసి, యువ పురోహితుడు ఉప్పల ప్రవీణ్ శాస్త్రి. ఆ సందర్భంగా ప్రవీణ్ ను బుధవారం విశ్వశాంతి విద్యాలయంలో సృజన సాహితీ సమాఖ్య అభినందించింది.వివరాలలోకి వెళితే...సత్తుపల్లి పట్టణంలో ద్వారకాపురి కాలనీలో నివాసం ఉంటున్న ఉప్పల ప్రవీణ్ కుమార్ శాస్త్రి చాలాకాలంగా బుల్లెట్ బండిపై భారతదేశంలో పర్యటించి ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శించి తన ఆధ్యాత్మిక యాత్రను పూర్తిచేయాలని తపనపడేవారు.ఇందుకు సంబంధించిన సమాచారాన్ని పూర్తిగా ముందుగా సేకరించి, వనరులు సమకూర్చుకొని మిత్రులతో కలిసి వెళ్లేందుకు ఏర్పాట్లు పూర్తిచేసుకున్నారు.

చివరి క్షణంలో మిత్రబృందం ఆగినా,తన బంధువు శరత్ కుమార్ వర్మతో కలసి భారతయాత్ర ఆధ్యాత్మిక యాత్ర ప్రారంభించారు. చెరొక బుల్లెట్ పై హైదరాబాద్ లో ప్రయాణం ప్రారంభించి నెల రోజుల వ్యవధిలో పదివేల కిలోమీటర్ల దూరాన్ని ముప్పై రోజులలో పూర్తిచేసుకుని సత్తుపల్లి చేరుకున్నారు.ఈ కాల వ్యవధిలో దక్షిణ,ఉత్తర భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, హర్యానా,హరిద్వార్,ఉత్తరప్రదేశ్, బీహార్,జార?ండ్, ఒరిస్సా లమీదుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం మీదుగా తెలంగాణ లోకి తిరిగి ప్రవేశించినట్లు ఉప్పల ప్రవీణ్ తెలిపారు.తన ఆధ్యాత్మిక యాత్రలో చార్ ధామ్ తోపాటు ఉత్తర, దక్షిణ భారత దేశంలోని అన్నీ ముఖ్య క్షేత్రాలను సందర్శించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సృజన నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు, నాగేశ్వరరావు లతోపాటు నరసింహారావు, రామిశెట్టి శ్రీనివాసరావు, వీరాస్వామి పాల్గొన్నారు.

## ఘనంగా ఏ బి వి పి 77వ అవతరణ దినోత్సవం

### -రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంధం సాంబరాజు



**గణపురం/జులై9(జర్నలిస్ట్ వార్త):**( గణపురం మండల కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 77వ అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బుధవారం ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంధం సాంబరాజు ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏబీవీపీ పూర్వ కార్యకర్త బీజేవైఎం కళాశాలల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ హాజరై మాట్లాడుతూ 1949 జూలై 9న ఢిల్లీ యూనివర్సిటీలో కేవలం ఎనిమిది మంది విద్యార్థులతో మొదలైన ఈ ఒక్క విద్యార్థి సంఘం దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో విద్యారంగ సమస్యల మీద పోరాడుతూ విద్యార్థుల పక్షాన అనేక ఉద్యమాలు చేస్తూ ఉద్యమస్తుందని తెలంగాణ ఉద్యమంలో సైతం విద్యార్థి పరిషత్ తన పోరాటాన్ని కొనసాగించిందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పని చేసిన అనేక కార్యకర్తలు నక్సలైట్ల చేతులు హతమయ్యారని జాతీయ జెండా కోసం ప్రాణాలు అర్పించినటువంటి సామాజికన్మోహన్ రెడ్డి అన్నగారు ఇలాంటివారు ఎంతో మంది ఉన్నారని అంతే కాకుండా ఏబీవీపీలో పనిచేసిన ఎంతో మంది కార్యకర్తలు ప్రస్తుతం ముఖ్యమంత్రిలుగా కేంద్ర మంత్రులుగా ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా ప్రస్తుతానికి కొనసాగుతున్నారని ఆయన చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సోమనాథ గోలి సారంగపాణి విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్




**చెన్నారావుపేట/జులై9(జర్నలిస్ట్ వార్త):** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా చెన్నారావుపేట మండల కేంద్రంలో సిఐటియు, ఏఐటియుసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి అనంతరం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సార్వత్రిక సమ్మెకు సిపిఎం,సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతూ సందర్భంగా ఈ కార్యక్రమంలో పరికి మధుకర్ పాల్గొని మాట్లాడారు బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశ ప్రజల సొమ్మును బడ కార్పొరేట్ సంస్థలకు అప్పచెబుతున్నారని వారు మండిపడ్డారు, కార్మిక హక్కులను కాలరాయడం కోసం నూతన చట్టాలను తీసుకొస్తుందని వారు అన్నారు, ఇకనైనా కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు వాడుకోవాలని, లేకుంటే ప్రజలు కార్మికులు తగిన గుణపాఠం చెప్తారని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ఎర్రబోయిన సాంబయ్య, గర్నపల్లి రాజు, అరిగెల రాజు, దూర బోయిన పణి, బాపట్ల వీరస్వామి, పులి రవీందర్, గట్టు కుమారస్వామి, సూరబోయిన మల్లయ్య, నవీన్ల బాబు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరం ఒక్కో మొక్క నాటండి

### ఆర్డీవో రాజేంద్ర గౌడ్




**తల్లాడ/జూలై9(జర్నలిస్ట్ వార్త):**తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో ఆంజనేయ స్వామి ప్రాంగణంలో మొక్కలు నాటిన అధికారులు కల్లూరు ఆర్డీవో బుధవారం మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లులు పరిశీలనకు వచ్చిన ఆర్డిఓ పరిశీలిస్తూ ఇందిరమ్మ ఇల్లులు అవతవకలు లేకుండా నిరుపేదల కట్టుకునే విధంగా ప్రభుత్వం సహాయం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు ,జక్కంపూడి కిషోర్ , కార్యదర్శిసాయికుమార్ ,సామినేని రామ్ అప్పారావు ,జక్కంపూడి చంద్రశేఖర్ , జక్కంపూడి రమేష్ , బత్తుల రాందాసు, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు .శ్రీను, రాము ,పాల్గొన్నారు

# మధిరలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

## కదం తొక్కిన కార్మిక కర్షక నాయకులు అఖిల పక్ష పార్టీలు

**మధిర/జులై9(జర్నలిస్ట్ వార్త):**
మధిరలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. సర్వత్రిక సమ్మెకోసం కార్మిక కర్షక నాయకులు అఖిల పక్ష పార్టీలు కదం తొక్కిరు. భారతదేశవ్యాప్తంగా జరిగిన జాతీయ సమ్మె కు మద్దతుగా మధిర పట్టణంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా తెలంగాణ తల్లి విగ్రహం వరకు కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు ఆశ వర్కర్లు అంగన్వాడీలు మధ్యాహ్న భోజన వర్కర్లు ఆటో వర్కర్లు మున్సిపల్ వర్కర్లు ఎలక్ట్రికల్ వర్కర్లు వివిధ రంగాలకు చెందిన కార్మికులు కార్మిక సంఘ నాయకులు కాంగ్రెస్ సిపిఎం టిడిపి సీపీఐ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన సభలో సిఐటియు జిల్లా నాయకులు శీలం నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మదుపల్లి గోపాలరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ టిడిపి పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు సిపిఐ మధిర పట్టణ కార్యదర్శి జిల్లా నాయకులు బెజవాడ రవిబాబు ప్రసంగించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైన చట్టాలను రూపొందించి కార్మికులకు సంఘం




నిర్మించుకునే హక్కు పని గంటల హక్కు పని భద్రత హక్కు ఇతర హక్కులను అణిచివేయాలని కేంద్రం చూస్తోందని దీనిని విరమించుకోవాలని డిమాండ్ చేశారురైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని కనీస మద్దతు ధర చట్టాన్ని తీసుకొని రావాలని పంటలకు ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని రైతాంగాన్ని ఆదుకోవాలని పంటలకు సరిపడా ఫెర్టిలైజర్స్ సప్లై చేయాలని డిమాండ్ చేశారు.
మధ్యాహ్న భోజన వర్కర్లు ఆశ వర్కర్లు అంగన్వాడీలు హమాలీ వర్కర్లు ఆటో వర్కర్లు పని భద్రత కల్పించాలని కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారుకేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక కార్మిక వ్యతిరేక మతోన్మాద పోకడలను ఖండించారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం మధిర మండల పట్టణ కార్యదర్శిలు మంద సైదులు పడకంటి మురళి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కర్నాటి రామారావు నిడమనూరు వంశీ టీడీపీ మండలంలో అధ్యక్షులు మార్నీడు పుల్లారావు కోనేరు రాణి సిపిఐ మండల కార్యదర్శి ఓట్ల కొండలరావు చెరుకూరి వెంకటేశ్వరరావు మరియు వివిధ రకాల ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికులను కట్టు బానిసలు చేసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**తల్లాడ/జూలై9(జర్నలిస్ట్ వార్త):**
కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడలు రద్దు చేయాలని కార్మిక కర్షిక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిజెపి ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని తదితర డిమాండ్స్ తో కార్మిక సంఘాల ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగాబుధవారం తల్లాడ పట్టణంలో మహా కార్మిక ప్రదర్శన నిర్వహించిన అనంతరం బస్టాండ్ దగ్గర సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు అధ్యక్షతనజరిగిన సభలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ టి యు సి ఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు మద్దోజ్ శ్రావణ్ కుమార్
మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కనీస వేతనాలు నెల 26,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అదే విధంగా మోడీ ప్రభుత్వం నేషనల్ ఫ్లోర్ మినిమం వేసును రోజుకు 178 రూపాలుగా నిర్ణయించి కార్మిక ద్రోహానికి పాల్పడింది ఈ లేబర్ కోళ్లలో కనీస వేతన నిర్ధారణ బోనస్ ఫార్ములా ఓవర్ టైం అలవెన్స్ ఇన్స్టిట్యూట్ వంటివి నీరుగార్చబడ్డాయి,కట్టు బానిసలుగా తయారు చేసేటటువంటి నాలుగు లేబర్ కోడ్స్ లు రద్దు చేయాలని, కనీస పెన్షన్ 9000 రూపాయలు అమలు చేయాలని సామాజిక భద్రత కోడు అమలు వల్ల ఉద్యోగులు పొందే ఈపీఎఫ్ కంట్రిబ్యూషన్ 12 నుండి 10 శాతానికి తగ్గిపోతుంది ఈ కోడు అమలయితే భవిష్యత్తులో ఈపీఎఫ్ సౌకర్యం




తొలగించడమే కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేసే గ్రామపంచాయతీ వర్కర్స్, స్కీం వర్కర్స్ అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం లేబర్ డిపార్ట్మెంట్ స్వయంగా నిర్వహిస్తున్న నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్టులో పని చేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందికి ఈపీఎఫ్ ఈఎస్ఐలు ఈ కోడ్ అనుమతించకపోవడం చాలా అన్యాయం యాజమాన్యాల ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయోజనాల కోసమే ఈఎస్ఐ ను బలహీనపరుస్తున్నాయి ఇలాంటి కోడును వెంటనే రద్దు చేయాలని, రైతు రుణాలు మాఫీ చేసి కనీస పంటల మద్దతు ధర చట్టాన్ని అమలు చేయాలని, తదితర సమస్యల పరిష్కారానికి కార్మిక వర్గం పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా సిపిఐ మండల కార్యదర్శి ఓర్సు రమేష్ నాయకులు నల్లమోతు మోహన్ రావు పులి కృష్ణయ్య కళ్యాణ వెంకటేశ్వర్లు సత్తెనపల్లి నరేష్ ఆదూరి జీవరత్నం చల్లా నాగేశ్వరరావు పులి వెంకట నరసయ్య (సిపిఎం) సిహెచ్ నరేష్ సిహెచ్ రాఘవ వెంకటేశ్వర్లు డి రమణ రాఘవ పిచ్చయ్య నాగేశ్వరరావు వెంకటేష్ (టి యు సి ఐ) నల్లమోతు నరసరావు లక్ష్మి పద్మ ఎంకమ్మ (సిపిఐ) ఆశ వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు తాళరాణి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు సంఘసాని హరి వేలాద్రిహమాలీ సంఘం నాయకులు గుడిపల్లి కృష్ణయ్య ప్రసాద్ రామారావు నారాయణ తదితరులుపాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలు సమ్మె బాట

## పలు జిల్లాల్లో ర్యాలీలు, మానవహారాల నిర్మాణం -కేంద్రం తీరుపై కార్మిక సంఘాల మండిపాటు

విజయవాడ,**జూలై9(జర్నలిస్ట్ వార్త):** కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలు సమ్మె బాట పట్టాయి. లేబర్ కోడ్స్ చట్టాలను చీకట్లో తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వానికి కార్మికుల జీవితం విలువ లేనిది అని అన్నారు. కనీస వేతన చట్టం చేయని ఈ ప్రభుత్వం ప్రస్తుతం ఎనిమిది గంటల పని సమయాన్ని 12 గంటలుగా పెంచేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని నాయకులు విమర్శించారు. విజయవాడలో కార్మిక సంఘాల భారీ ప్రదర్శన.. సమ్మెను ఉద్దేశించి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏ.వి నాగేశ్వరరావు మాట్లాడారు. మోడీ సర్కార్ తీరును దుయ్యబట్టారు. కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మానవహారంలో 'మోడీ సారు' కార్మిక చట్టాలు రద్దు చేయాలని వినూత్న కళారూపం ప్రదర్శించారు. అయితే పోలీసులు మోడీ మాస్కును చించే ప్రయత్నం చేయగా, కార్మిక నాయకులు ఆ ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. కార్మిక హక్కుల పై ప్రభుత్వాల దాడికి నిరసనగా కోట్ల మంది




కార్మికులు దేశ వ్యాప్తంగా సమ్మెకు దిగారు. తాడేపల్లిలోసిపిఎం సినియర్ నాయకులు పి మధు పాల్గొన్నారు. కేంద్ర తీరును ఆయన ఎండగట్టారు. లేబర్ కోడ్ రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో కొనసాగింది. జాతీయ సమ్మె సందర్భంగా ప్రకాశం జిల్లా ఒంగోలులో జరిగిన భారీ ప్రదర్శన జరిగింద. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల పారిశ్రామిక ప్రాంతంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా భారీ ర్యాలీ తీసారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా సిపిఎం కార్యదర్శి గోవిందరావు మాట్లాడుతూకేంద్రం తీరును దుయ్యబట్టారు. కార్మికులకు అన్యాయం చేస్తున్న చట్టాలను రద్దుచేయాలన్నారు. కార్మిక, ప్రజా సంఘాలు ఐక్య వేదిక ఆధ్వర్యంలో సమ్మె సందర్భంగా విజయనగరంలో భారీ ర్యాలీ నిర్వహించి కదం తొక్కారు. బుధవారం స్థానిక కోట జంక్షన్ నుంచి మూడు లాంతర్లు, ఎంజీ రోడ్డు, గంటస్తంభం మీదుగా కన్యకాపరమేశ్వరి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. దేశవాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం అనంతపురం జిల్లా సోమందేపల్లి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్లో అంగన్వాడీ ఆశ తదితర కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో ఏర్పాటు- చేసిన మానవహారం నిర్వహించారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట కచేరి సెంటర్లో మానవహారం, ర్యాలీ నిర్వహిహించిన ట్రేడ్ యూనియన్ నాయకులు కేంద్రం తీరును దుయ్యబట్టారు. చిత్తూరు సమ్మెలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులుకూడా పాల్గొన్నారు. కార్మిక చట్టాలను ఉపసంహరించుకోవాలన్నారు.